# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

**12 జూలై 2019**

**వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తన మొదటి బడ్జెట్‌లో పూర్తిగా నవరత్నాలను దృష్టిలో పెట్టుకుని కేటాయింపులు చేశారు. ఎన్నికల హామీలను అమలు పరచడానికి కృషి చేయడం మంచి పరిణామం. ఇప్పటివరకు గత ప్రభుత్వాలు బడ్జెట్‌లో ఎక్కువ కేటాయింపులు చూపడం, ఆచరణలో వాటికి కోత విధించడం పరిపాటిగా మారింది. ఈ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కోరుతున్నది.**

మొత్తం బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్టు కనిపించినా మైనార్టీ, సాంఘిక సంక్షేమం, మహిళా – శిశు సంక్షేమం, గృహ నిర్మాణం, ఇరిగేషన్, పట్టణాభివృద్ధి రంగాలకు బడ్జెట్‌లో కోత విధించడం ఆయా తరగతుల అభివృద్ధిపై ప్రభావాన్ని చూపుతుంది. నిరుద్యోగ భృతి రద్దు చేయడం యువతను నిరుత్సాహానికి గురి చేస్తుంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు.

రైతు భరోసాకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న దానితో కలిపి రు.18,500లు ఇవ్వాలని, గత ప్రభుత్వ హయాంలో చేసిన రుణమాఫీ 4, 5 విడతల బకాయిలు, పంటరుణాలు, వడ్డీ మాఫీకి కేటాయింపులు చేయాలి. కౌలు రైతులను గ్రామ సభల ద్వారా గుర్తించి సకాలంలో రుణాలు అందేలా చూడాలి. విద్య, వైద్య రంగ మౌలిక సదుపాయాలకు నిధులు పెంచాలి. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లుగా ప్రభుత్వ విద్య, వైద్యశాలల నాణ్యత మెరుగుపరచాలంటే నిధుల్ని రెట్టింపు చేయాల్సి ఉంది.

ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ఎన్నో ఆశలతో గెలిపించిన జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలు నిలబెట్టుకునేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి